# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సి. ప్రవీణ్ కుమార్

## క్రిమినల్ పిటిషన్ నెంబరు. 13549/2016

**ఉత్తర్వు:**

వై.రామవరం, పోలీసు స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబరు .16/2016కు వ్యతిరేకముగా అదనపు జిల్లా జడ్జి, తూర్పు గోదావరి జిల్లా వారి కోర్టులో పిటిషనర్లు అనగా ఎ -2 మరియు ఎ -3 అనువారలు ఎన్.డి.పి.ఎస్.ఎస్. ఎస్.సి.సంఖ్య.141/2016 కేసును దాఖలు చేసిరి .వారు ప్రస్తుత అప్లికేషన్ ను సిఆర్.పి.సి.లోని విభాగములు 437 మరియు 439 ప్రకారము దాఖలు చేసిరి. పైన చెప్పబడిన కేసులో నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకో ట్రోఫిక్స్ స్టాన్సెస్ చట్టము 1985 (క్లుప్తముగా చట్టము )లోని విభాగముల 8 (సి) మరియు 20(బి) (ii) శిక్షార్హమైన నేరములకు గాను నమోదు చేయబడిన కేసులో వారికి బెయిల్ మంజూరు చేయవల్సినదిగా మనవి చేసిరి . పిటిషనర్లు తేది .11-06-2016నాడు అరెస్టు చేయబడిరి అప్పటి నుండి వారు జైలులోనే వున్నారు.

2. నిందితులకు వ్యతిరేకంగా దాఖలు చేసిన చార్జి షీట్ లో ఆరోపించిన నేరములు ఈ క్రింది విధముగా నున్నవి:-

చట్ట విరుద్ధముగా గంజాయి రవాణాను వై .రామవరం గ్రామము వైపు చేయుచున్నారని ఖచ్చితమైన సమాచారము తెలిసుకొని పోలీసు ఇన్స్పెక్టర్ - ఎల్.డబ్ల్యు-16 తనకు సహాయముగా సబ్ ఇన్స్పెక్టర్ ఎల్.డబ్ల్యు-15 మరియు వారి సిబ్బంది మరియు మధ్యవర్తులతో బయలు దేరగా , మధ్యవర్తులు

వాహనము ను తనిఖీ చేసి , అది హీరో ప్యాషన్ ప్రొ మోటార్ సైకిల్ సంఖ్య .ఎం.హెచ్.28-ఎడి-3622.గా గుర్తించిరి . అట్టి వాహనము తెలుపు రంగు బోలెరో నెంబర్ .ఎం.హెచ్.28-ఏడి3402 పోలీసు వారిని గమనించిన మోటార్ సైకిల్ మీదున్న వ్యక్తులు తప్పించుకు పోవుటకు ప్రయత్నించిరి.అయినప్పటికీ వారిని అరెస్టు చేసిరి .వారిని ప్రశ్నించినప్పుడు వారు హిందీ భాషలో జవాబు చెప్పిరి కాబట్టి ఎల్ .డబ్ల్యు-16 సి.ఆర్.పి.ఎఫ్ కానిస్టేబుల్స్ ఎల్ .డబ్ల్యు-7 మరియు ఎల్.డబ్ల్యు-8 ను తర్జుమా కొరకు పిలువ నంపెను .అప్పుడు ముద్దాయిలు వారి నేరమును ఒప్పుకొనిరిచార్జ్ షిట్ లో పేర్కొనిన ఆరోపణలను పరిశీలించగా తేది .06-06-2016 నాడు పి 1. ఎ2, ఎ3 మరియు ఎ 4తో కలసి బోలెరో వాహనములో నిజమాబాద్ చేరుకొని , వారి బందువుల ఇంటికి వెళ్ళి వివాహ విషయము గూర్చి , సభాషించుకొనిరి. తదుపరి ఎ 1-ఎ2 మరియు ఎ 3తో రాజమండ్రి రైల్వే స్టేషన్ లో పార్కు చేసినమోటార్ సైకల్ హీరో ఫ్యాషన్ ప్రొ నెంబరు .ఎం. హెచ్.28ఎ.డి.3622 ను తీసుకొని కొంగపాకలు వద్ద ,దారకొండ గ్రామములో గల గంజాయిని జాగ్రత చేయాలని చెప్పెననియు , ఆ ప్రకారముగా ఎ -1కు 2 లక్షలు ఇవ్వబడెననియు , తెలిసినదితదుపరి ఎ1-ఎ2 మరియు ఎ3తో రాజమండ్రి రైల్వే స్టేషన్ లో పార్కు చేసిన మోటార్ సైకి ల్ హీరో ఫ్యాషన్ ప్రొ నెంబరు .ఎం.హెచ్.28ఎ.డి.3622 ను తీసుకొని కొంగపాకల వద్ద ,దారకొండ గ్రామములో గల గంజాయిని జాగ్రత చేయాలని చెప్పిరి .ఆ ప్రకారముగా ఎ -1కు 2 లక్షలు ఇచ్చిరి.తేది.08-06-2016 నాడు ఎ-1 నుండి ఎ-4 అనువారలు నిజమాబాద్ నుండి బయలు దేరి,

భద్రాచలం మీదుగా కొంగపాకల గ్రామము చేరుకొని రూ .5,88,000/- విలువ గల 588 కిలోల గంజాయినికొని, వాహనము వెనుక వైపున తయారు చేసి పెట్టిన ప్రత్యేక రాక్ లో భద్ర పరిచిరి.తేది.11-06-2016 నాడు ఉదయము 5:00 ఉదయం సమయంలో ఎ -1, ఎ-4తో కలసి బోలెరో వాహనములోను ఎ -2 మరియు ఎ -3ప్యాషన్ ప్రొ మోటార్ సైకిల్ పైన బయలు దేరిరి .మధ్య దారిలో పోలీసు వారు , వారిని ఆపి వాహనాలను తనిఖీ చేసిరి .వాహనములు సోదా చేయగా , 558 కేజీల గంజాయి దొరకగా దానిని స్వాధీన పర్చుకొనిరి మరియు నిందితులను అదుపులోకి తీసుకొనిరి.ఈ ఆరోపణల ఆధారముగా, పైన చెప్పబడిన ఫిర్యాదును నమోదు చేసిరి.

3. పిటిషనర్ల తరపు న్యాయవాది , పిటిషనర్లకు వ్యతిరేకముగా ఆరోపించబడిన నేరముల పట్ల పిటిషనర్లు అమాయకులని , వారి వద్ద ఎలాంటి నేరారోపణ పదార్ధములను పోలీసులు పట్టకోలేదని ప్రముఖముగా వాదించెను.అతను తన వాదనలో పిటిషనర్లు మహా రాష్ట్రమునకు చెందిన వారని , ఒక వివాహ సంబంధము గూర్చి నిజమాబాద్ వచ్చిరని , అక్కడి నుండి ఏదో పని గురించి రాజమండ్రి వెళ్ళేరని చెప్పెను .ఈ కేసులో పిటిషనర్లు అధీనములోని ఎలాంటి నేరారోపణ పదార్ధమును గానీ పోలీసులు స్వాధీన పర్చుకోలేదని పేర్కొనేను.

4. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ విషయమును వ్యతిరేకిస్తూ , పిటిషనర్లుకు పెద్ద మొత్తములో గంజాయి వారి అధీనములోనున్నట్లు తెలుసు గనుక , వారికి ఎలాంటి ఉపశమనము ఇచ్చుటకు అర్హులు కారని వాదించెను.

5.    చార్జ్ షీట్ లోని అంశములను బట్టి    ,   పిటిషనర్లు మహారాష్ట్ర నివాసులని తెలియుచున్నది.వాదన కొరకు వారు వివాహ సంబంధము గూర్చి నిజమాబాద్ వెళ్ళిరని అనుకున్నప్పటికీ, ముద్దాయిలు రాజమండ్రి వెళ్ళిన కారణమునకు సరియైన వివరణ లేదు .అంతే కాక, 588 కేజీల గంజాయితో బోలెరో వాహనములో ప్రయాణము చేసిన ఎ -1 మరియు ఎ-4 అనువారు పిటిషనర్లుకు బాగా తెలిసినవారుఈ పిటిషనర్లు పైలెట్స్ గా వ్యవహరిస్తూ , వాహనమును ఎస్కార్ట్ చేస్తూ, పోలీసుల దృష్టి మరలించుటకు ప్రయత్నించు చున్న కేసుగా కనిపించుచున్నది .పిటిషనర్ల నుండి గంజాయిని స్వాధీనము చేసుకోలేదన్న విషయము నిజమె కావచ్చు , కాని ఈ కేసులోని వాస్తవములు, పరిస్థితులు బట్టి , బోలెరో వాహనములో గంజాయి ఉన్నదనే విషయము పిటిషనర్లకు తెలుసుననియు, గంజాయి రవాణాకు సంబంధించి నలుగురు నిందితులు భాగస్తులని తెలియుచున్నది.

6.    అపెక్స్ **కోర్టు వారు ఎన్ .డి.పి.యస్. చట్టము యొక్క నిబంధనల ప్రకారము [1] బెయిల్** అప్లికేషను దాఖలు చేసిన రామ్ సింగ్ వర్సెస్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ 1 కేసులో ఈ క్రింది విధముగా పరిశీలించిరి:-

"24. సామాన్యముగా ఒక మనిషిని నేరస్థుడుగా చెప్పాలంటే , అతని దగ్గర వస్తువులుండుట తెలిసి ఉండాలి.వస్తువుల మీద నియంత్రణ ఉండుటయే వస్తువులు మరియు టైటిల్ అతని అధీనములో ఉన్నవని తెలుపుటకు చేసే ఒక పరీక్షగా అనుకోవాలి.ముద్దాయి వద్ద ఒక వస్తువు కనుగొంటే,అతని వద్ద

[1] (2011) 11 Supreme court Cases 347

అట్టి వస్తువు ఉన్నదని , అతనికి తెలిసే ఉండాలి అని నిర్ణయించవచ్చును .స్వాధీనము అను పదము నానారకములుగా ఉండి వేరు వేరు సందర్భములలో , వేరు వేరు పరిస్థితులలో , వేరు వేరు అర్థాలను తెలుపును. కాబట్టి, పూర్తిగా తర్కముతో సరియైన నిర్వచనమును అన్ని శాసనములకు , అన్ని పరిస్థితులకు అను గుణముగా ఒకేలా వర్తింపచేయలేము . మా ఉద్దేశములో హోటలులో పనిచేయు వ్యక్తి తన యాజమానికి సంబంధించిన నిషేధ వస్తువు అతని స్వాధీనములో ఉన్నదని చెప్పలేము, కానీ, యాజమాని పనివాని స్వాధీనములో అట్టి దానిని ఉంచినాడని అట్టి పనివాడు అందువలన అట్టి వస్తువులపై పూర్తి నియంత్రణ కలిగి ఉన్నాడన్న విషయము రుజువు చేయబడాలి. ”

7. **అదే ప్రకారంగా , అపెక్స్ కోర్టు వారు కుల్వింందర్ సింగ్** [2] **మరియు** వేరొకరు వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్2 కేసులో, 4180 కేజీల నల్ల మందు పొడి 110 బస్తాలలో వేసి, లారీలో రవాణా చేయుచున్న సందర్భము గల కేసు విచారణ చేయునపుడు ఈ కింద్రి పరిశీలన చేసిరి:–

> “13. తరువాత కారణము స్వాధీనములో ఉన్నదని తెలిసిన విషయమునకు సంబంధించినది.అప్పీలుదార్ల తరపు న్యాయవాది తన వాదనలో అప్పీలుదార్లు ట్రక్ లో ప్రయాణము చేయుచున్నారు . కానీ, ఆ బస్తాలలో ఏమ్మునదో వారికి తెలియదని పేర్కొనెను . రికార్డులో చూపిన సాక్ష్యాల ప్రకారము నిందితులలో ఇద్దరు డ్రైవర్ ప్రక్కన కూర్చొని ఉన్నారని, మిగిలిన నిందితులు ట్రక్ లో కూర్చొని ఉన్నారు .ట్రక్ లో 110 బస్తాలలో 4180 కేజీల నల్ల మందు పొడి ఉన్నది .పోలీసు వారు ట్రక్కును ఆపినపుడు , నిందితులకు బస్తాలలో ఏమున్నదో తెలియనప్పుడు ఆ ప్రదేశము నుండి పారిపోయే వారు కాదు . అంతే గాక వారు వారి గ్రామము నుండి కొద్ది రోజులు పరారీలో ఉన్నారు .వారు ట్రక్కులో లిఫ్ట్ అడిగి వెల్లుచున్నారని వారు చెప్పలేదు. మరియు వారు ట్రక్కులో ఉన్నారనే విషయము ప్రాసిక్యూషన్ వారు రుజువు చేసిరి. ముద్దాయిలు – అప్పీలుదార్లు ఆ బస్తాల గురించి

[2] (2015)6 Supreme court Cases 674

తెలియదని చెప్పుటకు , అది ట్రక్కుకు మూలగా ఉంచిన చిన్న సంచి కాదు .ప్రస్తుత కేసులో 110 బస్తాల నల్ల మందు పొడి (ఊక) ని రవాణా చేసిరి .వారు ట్రక్కులో ఉన్నారన్న విషయము రుజువు చేయబడినది కాబట్టి, అట్టి బస్తాలపై వారి నియంత్రణ ఉన్నదని స్థిరముగా చెప్పబడెను.నిందితులకు బస్తాలలో నల్ల మందు పొడి (ఊక) ఉన్నదను సంగతి తెలుసునని పరిస్థితులు స్పష్టముగా చెప్పుచున్నవి . కాబట్టి, అటువంటి పరిస్థితిలో అట్టి వస్తువులు వారి స్వాధీనములో ఉన్నవని తెలియదని చెబితే దానిని ఒప్పుకొనుట కష్టతరము''.

8. పైన సూచించిన తీర్పులో అట్టి కారణమును ప్రస్తుత కేసుకు వర్తింప చేసినచో , ఒకవేళ పిటిషనర్లు వారిపై ఆరోపించబడిన నేరముల పట్ల ఏమి తెలియని అమాయకులైతే మరియు బోలెరో వ్యానులో గంజాయి రవాణా చేయుచున్నారని తెలియకపోతే వారు పారిపోయే ప్రయత్నము చేయరు . మరియు సరియైన వివరణ ఇచ్చే వారని స్పష్టమైనది . మరియు వారందరికీ ఒకరితో ఒకరికి సంబంధమున్నది. అందువలన వారి స్వాధీనములో సరుకువున్నదని వారికి తెలుసునని చెప్పవచ్చెను.పై విషయముల దృష్ట్యా పిటిషనర్ల యొక్క అభ్యర్ధనను నేను అంగీకరించను.

9. ఆ ప్రకారముగా క్రిమినల్ పిటిషన్ కొట్టివేయబడినది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**న్యాయమూర్తి సి. ప్రవీణ్ కుమార్**

తేదీ: 22.09.2016